(సమగ్ర తెలుగు డిజిటల్ దినపత్రిక)

# ప్రజావేదిక

PRAJA VEDIKA TELUGU DAILY




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 4 సంచిక : 234 (కాంప్లిమెంటరీ కాపీ) ఎడిటర్:వెంకన్న 03-06 - 2026 పేజీలు : 6 Digital Edition



## తెలంగాణను కాపాడుకునేందుకు పోరాడాలి : కేటీఆర్

**బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**

**ఆళ్ళోట్ల :**

బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళి అర్పించారు. 3లో



# ప్రపంచానికే గేట్‌వే

రాష్ట్రాభివృద్ధే సంకల్పం | తెలంగాణ రైజింగ్ సారధులు రైతులు, రైతు కూలీలే

**రాష్ట్రాభివృద్ధే సంకల్పం**
**తెలంగాణ రైజింగ్ సారధులు**
**రైతులు, రైతు కూలీలే**
**2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్**
**ఎకానమీనే లక్ష్యం**
**గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఫ్యూచర్ సిటీ**
**ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు**
**:సీఎం ఏ రేవంత్‌రెడ్డిఘనంగా తెలంగాణ**
**రాష్ట్రావతరణ వేడుకలు**
**జాతీయ పతకాన్ని ఆవిష్కరించిన**
**ముఖ్యమంత్రి**
**18 మంది పోలీసులకు ప్రతిభా పురస్కారాలు**

-హైదరాబాద్:

తెలంగాణ రైజింగ్-2047కు సారధులు రైతులు, రైతు కూలీలేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీ సంకల్పం, తెలంగాణను ప్రపంచానికే గేట్‌వేగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. 2లో



## తెలంగాణలో పోటీ చేస్తాం

**బీజేపి కలిసి వస్తుందో, రాదో తెలీదు :**

**హైదరాబాద్ లో పవన్‌కళ్యాణ్**

హైదరాబాద్:

'ఇటీవల కొంత మంది హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావ్.. ఇక్కడ మీకేం పని అని నన్ను అడుగుతున్నారు' అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్ష?్షలు పవన్‌కళ్యాణ్ అన్నారు. ' అసలు మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి" అని ఆయన ప్రశ్నించారు. 'బెదిరించేవాళ్ల అయ్యా జాగీరా'...తెలంగాణ అని ఎదురుదాడి చేశారు. 3లో



# నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

తెలంగాణలో అమల్లోకి వచ్చిన అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026 మంగళవారం నుంచి అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

వృత్తిపరమైన విధుల్లో న్యాయవాదులకు రక్షణ కల్పించడమే లక్ష్యం

న్యాయవాది మొయిజుద్దీన్ హత్య జరిగిన కొద్ది రోజులకే చట్టం అమలు

తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ 3లో



# పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు.. మంత్రి పొన్నం ప్రభాకర్

**పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి డిమాండ్**

**రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన పవన్ సభ పెట్టడంపై ఆగ్రహం**

**ఆవిర్భావ దినోత్సవాన పవన్ సభకు అనుమతి నిరాకరించిన పోలీసులు**

**పవన్ ఒక పెయిడ్ ఆర్టిస్ట్ అంటూ పొన్నం తీవ్ర విమర్శలు**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. 3లో

## తెలంగాణను కాపాడుకునేందుకు పోరాడాలి : కేటీఆర్

**బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు**

హైదరాబాద్:

బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి అమరవీరులకు నివాళి అర్పించారు. పలువురు తెలంగాణ కళాకారులకు సన్మానం చేశారు. కేసీఆర్‌పై, తెలంగాణపై రూపొందించిన పలు పాటలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ అబద్ధాలు, విష ప్రచారాలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ రాష్ట్రమేమైనామీ అయ్య జాగీరా

**బీజేపి కలిసి వస్తుందో, రాదో తెలీదు :**

**హైదరాబాద్ లో పవన్‌కళ్యాణ్**

**హైదరాబాద్:**

'ఇటీవల కొంత మంది హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావ్.. ఇక్కడ మీకేం పని అని నన్ను అడుగుతున్నారు' అని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధ్యక్ష?్నలు పవన్‌కళ్యాణ్ అన్నారు. ' అసలు మీరెవరయ్యా నన్ను బెదిరించడానికి" అని ఆయన ప్రశ్నించారు. 'బెదిరించేవాళ్ల అయ్యా జాగీరా'...తెలంగాణ అని ఎదురుదాడి చేశారు. 2029 ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామనీ, బీజేపీ తమతో కలిసి వస్తుందో లేదో తెలియదన్నారు. మంగళవారం హైదరాబాద్, జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 'తెలంగాణపై నాకు ఎంతో ప్రేమ ఉంది. అది రాజకీయాలకు అతీతమైంది. నాపై దాడులు చేస్తామంటున్నారు అందుకే నా ఇంటి అడ్రస్ తెలియాలి' అనే ఇక్కడ విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. 'నాకు తెలంగాణలో బెదిరింపుల కన్నా ఆంధ్రాలోనే బెదిరింపులు ఎక్కువ అని గుర్తు చేశారు. అనేక సందర్భాల్లో తెలంగాణ ప్రజలు నాకు అండగా నిలిచారనీ, జనసేనను తెలంగాణ నడిబొడ్డున ఏర్పాటు చేశాం' అని అన్నారు. 'నాది అధికారంపై ప్రేమ కాదు... తెలంగాణలో మార్పు పైనే ప్రేమ అని' అన్నారు. తెలంగాణ ప్రజలకు ఆంధ్రాపై విద్వేషం లేదని తెలిపారు. తెలంగాణ ప్రజలు ద్వేషం పెంచుకుంటే, ఒక్క ఏపీ వ్యక్తి కూడా ఇక్కడ ఉండేవారు కాదన్నారు. నేను తెలంగాణ వ్యతిరేకిని కాదనీ, విభజించిన తీరుకు మాత్రమే వ్యతిరేకినని చెప్పారు. పార్లమెంటు తలుపులు మూసి విభజించిన తీరు తప్పని పునరుద్ఘాటించారు. తెలంగాణ వ్యతిరేకం అని వైఎస్ఆర్ చెప్పినా, ఆయనకు ఊడిగం చేశారని పరోక్ష?ంగా కాంగ్రెస్ నేతలనుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'ఎన్నోసార్లు తగ్గి ఉన్నా. గద్దర్ బతికున్న రోజుల్లో మీరంతా ఎక్కడ ఉన్నారు? గద్దర్ వచ్చి తనకు బండి కొనివ్వాలంటే, రెండు రోజుల్లో కొనిచ్చాను. గద్దర్ బతికి ఉన్న రోజుల్లో ఆయనకు మీరు ఏం చేశారు?' అని ప్రశ్నించారు. ఒక విశ్లేషకుడి వ్యాఖ్యల వల్ల గొడవ మొదలైంది. ఆ విశ్లేషకుడిపై కేసులు పెట్టిన విషయం నాకు మొదట్లో తెలియదు. నాకు తెలిశాక కేసులు వద్దు వదిలేయమని చెప్పా. ఆ తర్వాత ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్లు పెట్టి నన్ను తిట్టారు. తెలంగాణలో ప్రతి సమస్యకు ఆంధ్రావారే కారణమా' అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డికి చెబుతున్నా.. 'ఒకవేళ నేను భూమి కబ్జా చేశానని నిరూపణ అయితే, దాన్ని స్వాధీనం చేసుకోవాలి' అని కోరారు. కేవలం రెండువేల మందితో సభ పెట్టుకుంటామంటే అనుమతి ఇవ్వరా? విశ్లేషకులు ఇష్టానుసారం మాట్లాడినా తమ అభిప్రాయం చెప్పకూడదా? అని ప్రశ్నించారు. 'పాశం యాదగిరి అంటే నాకు చాలా ఇష్టం, గౌరవం. ఇదే ఇంట్లో కూర్చొని నేను రెండూ మూడు గంటలు మాట్లాడాను. అలాంటి వ్యక్తి తిడుతుంటే బాధేసింది' అని అన్నారు. ప్రాంతీయత పేరుతో జాతీయ వాదాన్ని బలహీన పరిస్తే జనసేన అంగీకరించబోదని ఆయన హెచ్చరించారు. తెలుగు ప్రజల ఐక్యతకు బూర్గుల రామకృష్ణారావు చిహ్నమన్నారు. ఏపీ-తెలంగాణ హైవేకు బూర్గుల పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.

## బెంగళూరు-విజయవాడ ఎక్స్ ప్రెస్ హైవే.. 4 గంటల సమయం ఆదా!

బెంగళూరు-విజయవాడ మధ్య ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం

ప్రయాణ దూరం 110 కి.మీ, సమయం 4 గంటల వరకు ఆదా

కడప జిల్లా మీదుగా 123 కి.మీ.. పారిశ్రామికంగా కీలక ప్రయోజనం

కొప్పర్తి, హిందూపురం పారిశ్రామిక ప్రాంతాలకు మెరుగవనున్న కనెక్టివిటీ

అత్యాధునిక టెక్నాలజీతో ట్రాఫిక్, టోల్ వ్యవస్థల ఏర్పాటు

బెంగళూరు, విజయవాడ నగరాలను కలిపే ఆరు లేన్ల గ్రీన్‌ఫీల్డ్ యాక్సెస్ కంట్రోల్డ్ హైవే నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రహదారి అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్‌లో, ముఖ్యంగా కడప జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి భారీ ఊతం లభించనుంది. ఆంగ్ల మీడియా కథనం ప్రకారం, జాతీయ రహదారి-544+లో భాగంగా బెంగళూరు-కడప-విజయవాడ ఆర్థిక కారిడార్‌ను అభివృద్ధి చేస్తున్నారు.

ఈ కొత్త రహదారి నిర్మాణంతో బెంగళూరు-విజయవాడ మధ్య దూరం సుమారు 110 కిలోమీటర్లు తగ్గనుంది. దీంతో ప్రయాణ సమయం 3 నుంచి 4 గంటలు ఆదా అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మార్గం బెంగళూరు-హైదరాబాద్ (చీఎ-44), చెన్నై-విజయవాడ (చీఎ-16) మార్గాలను అనుసంధానం చేస్తుంది. శ్రీ సత్యసాయి, వైఎస్ఆర్ కడప, నెల్లూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల మీదుగా ఈ హైవే వెళ్లనుంది.

ఈ ప్రాజెక్టు వల్ల అత్యధికంగా లబ్ధి పొందనున్నది కడప జిల్లానే. జిల్లాలోని 12 మండలాల మీదుగా సుమారు 123.5 కిలోమీటర్ల మేర ఈ రహదారి నిర్మాణం జరుగుతోంది. జిల్లాలో ఆరు ప్యాకేజీల కింద రూ.5,377.72 కోట్లతో పనులు చేపడుతున్నట్లు కడప జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. 2025 మార్చి నాటికే అటవీ, వన్యప్రాణుల అనుమతులు లభించడంతో పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. భూసేకరణ ప్రక్రియ కూడా చివరి దశలో ఉంది.

ఈ హైవేతో బెంగళూరు నుంచి హిందూపురం, కొప్పర్తి పారిశ్రామిక కేంద్రాలకు ప్రత్యక్ష కనెక్టివిటీ మెరుగుపడుతుందని మాజీ టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్. శ్రీనివాసరెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ మార్గంలో అత్యాధునిక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఉపయోగించుకున్న దూరానికే టోల్ చెల్లించే విధానం అమలు చేయనున్నారు. కడప జిల్లా పరిధిలో 7 ఇంటర్‌ఛేంజ్‌లు, 4 వే-సైడ్ అమెనిటీస్ (ప్రయాణికుల సౌకర్య కేంద్రాలు) ఏర్పాటు చేయనుండటం విశేషం.

## పేదరికప్రపంచానికే గేట్‌వే

-హైదరాబాద్

తెలంగాణ రైజింగ్-2047కు సారథులు రైతులు, రైతు కూలీలేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047నాటికి మూడు ట్రిలియన్ డాలర్ ఎకానమీ సంకల్పం, తెలంగాణను ప్రపంచానికే గేట్‌వేగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. కళాకారుల ప్రదర్శనలను తిలకించారు. 18 మంది పోలీసులకు, వారి కుటుంబాలకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ అమరులను స్మరించుకు న్నారు. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్ష?లు తెలుపుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, కాంగ్రెస్ అధినేత సోనియాగాం ధీకి ధన్యవాదాలు తెలిపారు.

నిర్మూలనే ప్రాధాన్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కోసం పెత్తందారీ తనానికి వ్యతిరేకంగా తెలంగాణ గడ్డపై పోరాటాలు జరిగాయని గుర్తుచేశారు.

**సాగునీటి రంగానికి ప్రాధాన్యత**

ప్రాణహిత -- చేవేళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోసే ప్రయత్నం చేస్తున్నామనీ, తుమ్మిడిహట్టి బ్యారేజీ కోసం మహారాష్ట్ర సీఎంకు పలు లేఖలు రాశామని తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీల పునరుద్ధరణ పనులు మొదలుపెట్టామని తెలిపారు. కృష్ణా, గోదావరి జలాల వాటా కోసం లౌక్యంతో కొట్లాడతామన్నారు.

**ఆర్థిక శక్తి కేంద్రాలుగా మహిళా సంఘాలు**

రాష్ట్రంలో మహిళా సంఘాలు ఆర్థిక శక్తి కేంద్రాలుగా, ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్ష?త్రాలుగా మారాయని సీఎం అన్నారు. ఇందిరా మహిళా శక్తి సూపర్ బజార్లు, లాజిస్టిక్ హబ్‌లు, గోదాములు, రైస్ మిల్లులు ఏర్పాటుకు వాళ్లు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఆడబిడ్డలు దాదాపు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకోగలిగారనీ, ఆ డబ్బులు ఆ కుటుంబాల ఆర్థిక బలోపేతం కోసం దోహదపడ్డాయని తెలిపారు. 42.90 లక్షల కుటుంబాలకు రూ.500 రూపాయలకే సిలిండర్లు, 53.09 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో 3 కోట్ల 38 వేల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు.

**టార్గెట్ 4.50 లక్ష?ల ఇందిరమ్మ ఇండ్లు**

రూ.22, 500 కోట్లు కేటాయించి 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామనీ, కేవలం 13 నెలల కాలంలోనే లక్ష ఇండ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. సెప్టెంబర్ 17 నాటికి రెండు లక్ష?ల ఇండ్లు పూర్తిచేస్తామని హామీనిచ్చారు.

**?గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు**

రాష్ట్రంలోని నాలుగు లక్ష?ల మంది గిగ్ వర్కర్లకు చట్టబద్ధ గుర్తింపు ఇచ్చామని సీఎం రేవంత్‌రెడ్డి గుర్తుచేశారు. ఆ చట్టం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు. 73 రంగాలకు చెందిన కార్మికులకు కనీస వేతనాలను నోటిఫై చేశామని తెలిపారు. తెలంగాణ కోసం పోరాడిన యోధులను గుర్తించి, వారికి, వారి కుటుంబాలకు తగిన న్యాయం చేయాలన్న లక్ష్యంతో కె.కేశవరావు, కోదండరాం నాయకత్వంలో అధికారికంగా ఒక కమిటీ వేశామనీ, నివేదిక రాగానే వారందరినీ సముచిత రీతిలో సత్కరించి వారికి న్యాయం చేస్తామని భరోసానిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల గణన సర్వే కేంద్ర చేపడుతున్న జన గణనకు రోల్‌మోడల్‌గా నిలిచిందని తెలిపారు.

**ఉద్యోగులకు రూ. కోటి బీమా పథకం**

తమ ప్రభుత్వం ఉద్యోగులకు మొదటి తేదీనే వేతనాలు వేస్తున్నదని సీఎం గర్వంగా చెప్పారు. ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిల కోసం ప్రతినెలా వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామన్నారు. ఉద్యోగులకు కోటి రూపాయలతో ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్ట్ ద్వారా ఉద్యోగులకు నగదు రహిత ఆరోగ్య పథకం అమలు చేయబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధికి దాదాపు రూ.11 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కన్న తల్లిదండ్రుల సంరక్షణ బాధ్యతలు స్వీకరించకుండా వృద్ధాశ్రమాలలో చేర్పించి చేతులు దులుపుకుంటున్న తీరుపై ఆందోళన వ్యక్తం చేశారు. తల్లిదండ్రుల పోషణ జవాబుదారీతనం, పర్యవేక్షణకు చట్టం తెచ్చి ప్రభుత్వ ఉద్యోగులతో పాటు ప్రజా ప్రతినిధులను అందులో చేర్చామని తెలిపారు. డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణం విషయంలో పట్టుదలగా ఉన్నామన్నారు. గద్దరన్న పేరుతో సినీ అవార్డులు ఇస్తున్నామని సీఎం చెప్పారు. తెలంగాణ మత సామరస్యానికి ప్రతీకఅనీ, అన్నీ మతాలు, కులాలు తెలంగాణ తల్లి ఒడిలో బిడ్డలేనని స్పష్టం చేశారు.

**క్యూర్-ప్యూర్-రేర్ మోడల్**

"తెలంగాణ రైజింగ్ -- 2047" విజన్ డాక్యుమెంట్లో క్యూర్-ప్యూర్-రేర్ గా రాష్ట్రాన్ని వర్గీకరించి అభివృద్ధిలో మూడంచెల వ్యూహాన్ని అనుసరిస్తున్నామని సీఎం తెలిపారు. హైదరాబాద్‌లో కబ్జాకు గురైన చెరువులు, కుంటలను కాపాడి వాటిని పునరుద్ధరించే బాధ్యతను హైడ్రాకు అప్పగించామని తెలిపారు. ఎల్ అండ్ టీ నుంచి మెట్రో రైల్‌ను కొనుగోలు చేసి ప్రజల ఆస్తిగా మార్చామని తెలిపారు. మెట్రో ఫేజ్2లో 122.9 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరించే ప్రతిపాదనలతో తయారు చేసిన డీపీఆర్ ను కేంద్రానికి సమర్పించామని చెప్పారు.

**మూసీ పునరుజ్జీవనం**

ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాల నుంచి గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం ఫేజ్-1 ప్రాజెక్టు కింద పనులు చేస్తామని తెలిపారు. మూసీ ప్రాజెక్టులో భాగంగానే గోదావరి ఫేజ్ -2, ఫేజ్-3 పనులు వేగంగా జరుగుతున్నాయని చెప్పారు. 2.5 టీఎంసీల గోదావరి జలాలను మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు తరలిస్తామని తెలిపారు. మత సామరస్యానికి ప్రతీకగా మూసీ పరివాహకాన్ని తీర్చిదిద్దుతామన్నారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ**

30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని గ్రీన్ ఫీల్డ్ స్మార్ట్ సిటీగా ఏర్పాటు చేస్తున్నామనీ, శంషాబాద్‌ను బుల్లెట్ రైలు కేంద్రంగా అభివృద్ధి చేయటం ద్వారా రీజనల్ కనెక్టివిటీ బలోపేతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామన్నారు. నాస్కామ్ జీసీసీ ల్యాండ్ స్కేప్ రిపోర్ట్ 2026 ప్రకారం దేశంలో కొత్తగా ఏర్పాటైన బీఎఫ్ఎస్ఐ జీసీసీల్లో 50 శాతం హైదరాబాద్‌ను ఎంచుకోవడం గొప్ప విషయమన్నారు. తెలంగాణ టూరిజం పాలసీ ద్వారా మూడు లక్ష?ల ఉద్యోగాలు దక్కబోతున్నాయన్నారు. 2030 నాటికి తెలంగాణ టాప్ లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలబెట్టాలనేది లక్ష్యమని తెలిపారు. దీంతో ఐదు లక్షల ఉద్యోగాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

**సకల పంటల క్ష?త్రంగా తీర్చిదిద్దండి**

తెలంగాణలో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 236.87 లక్షల మెట్రిక్ టన్నులుగా నమోదైందని సీఎం చెప్పారు. పంటల మార్పిడి ద్వారా తెలంగాణను సకల పంటల క్షేత్రంగా తీర్చిదిద్దాలని రైతులకు పిలుపునిచ్చారు. రూ.20,616 కోట్లను రైతుల ఖాతాల్లో వేసి 25 లక్ష?ల మంది రైతులను రుణ విముక్తులను చేశామనీ, ఉచిత విద్యుత్‌ను కొనసాగిస్తూనే సౌరశక్తితో నడిచే పంప్ సెట్లను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. రైతు సంక్షేమానికి రూ. 1,56,496 కోట్లు ఖర్చు చేశామన్నారు. ఇప్పటివరకు 63.65 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి సుమారు రూ.11 వేల 903 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని వివరించారు. అన్నదాతకు నష్టం రావద్దని దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. యాసంగి సీజన్‌లో దేశంలో సేకరించిన మొత్తం ధాన్యంలో తెలంగాణ వాటా 60 శాతం చెప్పారు. మొక్కజొన్నల కొనుగోళ్లకు సుమారు రూ. 4, 275 కోట్లు, జొన్న కొనుగోళ్లకు రూ.1,154 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం భరించిందని తెలిపారు.

**విద్యపై ఫోకస్**

రెండున్నరేండ్లలో 67,763 పోస్టులను భర్తీ చేశామని సీఎం చెప్పారు. ఈ నెలలో టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, అటవీశాఖ, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్, విద్యాశాఖల్లో ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు ఇస్తామని ప్రకటించారు. పేదరికం పోవాలన్నా, కుల, మత అంతరాలు తగ్గాలన్నా విద్యయే కీలకమని నొక్కి చెప్పారు. ఫెర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్ లో తెలంగాణ మంచి స్థానాన్ని పొందిందని గుర్తుచేశారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో విద్యా వ్యవస్థ బలోపేతం చేస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా 1,190 మంది విద్యార్థులు కోర్సులు పూర్తి చేయగా 838 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం ఆనందంగా ఉందని తెలిపారు. ఈ ఏడాది కొత్తగా 2769 స్కూళ్లలో ప్రీ ప్రైమరీ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వ స్కూళ్లు, కాలేజీల్లో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ స్కీమ్ పథకాన్ని అమలు చేస్తామనీ. మధ్యాహ్న భోజన పథకాన్ని జూనియర్ కాలేజీలకు విస్తరించబోతున్నామన్నారు.

## పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగొద్దని మేం చెప్పడం లేదు: మంత్రి పొన్నం ప్రభాకర్

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని, ఆ తర్వాతే ఇక్కడ సభలు నిర్వహించుకోవాలని తెలంగాణ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ తెలంగాణలో తిరగడాన్ని మేం ఆపడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజే హైదరాబాద్‌లో సభ పెట్టాలనుకోవడంపై ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 'నవ నిర్మాణ సంకల్ప సభ' నిర్వహించాలని పవన్ కల్యాణ్ మొదట భావించారు. అయితే, శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు భారీ సభకు అనుమతి నిరాకరించారు. దీంతో జనసేనాని జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు.

ఈ పరిణామాలపై హుస్నాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్, పవన్ కల్యాణ్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "గతంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకిస్తూ ఇక్కడి ప్రజల ఆత్మగౌరవాన్ని పవన్ దెబ్బతీశారు. అలాంటి వ్యక్తి, తెలంగాణకు ఎంతో భావోద్వేగమైన ఆవిర్భావ దినోత్సవాన సభ ఎలా పెడతారు?" అని ప్రశ్నించారు. పవన్‌ను 'పెయిడ్ ఆర్టిస్ట్'గా అభివర్ణించిన పొన్నం, ఆయన పర్యటన వెనుక బీజేపీ వంటి ఇతర పార్టీల అజెండా ఏమైనా ఉందా అని అనుమానం వ్యక్తం చేశారు.

నాలుగు నెలల క్రితం పవన్ తెలంగాణకు వచ్చినప్పుడు ప్రభుత్వం ఆయనకు ప్రోటోకాల్ ఇచ్చి స్వాగతించిందని గుర్తుచేశారు. ఆయన రాష్ట్రానికి రావడాన్ని ఎవరూ అడ్డుకోరని, కానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా వ్యవహరించవద్దని హెచ్చరించారు. దివంగత ప్రజా గాయకుడు గద్దర్‌కు సంబంధించిన వ్యాఖ్యలను కూడా ప్రస్తావిస్తూ పవన్ క్షమాపణ చెప్పాలని పొన్నం డిమాండ్ చేశారు.

ఏపీ ప్రజలను తెలంగాణ స్వాగతిస్తుందని మంత్రి అన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, తెలంగాణలో తిరగవచ్చని స్పష్టం చేశారు. తెలంగాణలో ఏపీ ప్రజలకు ఏం పని అని తాము అనడం లేదని వ్యాఖ్యానించారు. కానీ తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతినే చర్యలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. బీజేపీ లేదా బీఆర్ఎస్ నుంచి చిట్టీలు వస్తున్నాయా అని నిలదీశారు.

## నేటి నుంచి అమల్లోకి తెలంగాణ న్యాయవాదుల రక్షణ చట్టం

తెలంగాణలో న్యాయవాదుల భద్రతకు భరోసా కల్పిస్తూ రూపొందించిన 'అడ్వకేట్ల పరిరక్షణ చట్టం-2026' మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు చేస్తూ అధికారికంగా నోటిఫై చేసింది. ఈ మేరకు రాష్ట్ర న్యాయశాఖ జీఓ నెం.41ను జారీ చేసింది.

వృత్తిపరమైన విధుల్లో ఉన్న న్యాయవాదులపై దాడులు, వేధింపులు పెరుగుతున్న నేపథ్యంలో వారి రక్షణ కోసం ప్రభుత్వం ఈ ఏడాది మార్చిలో అసెంబ్లీలో 'తెలంగాణ అడ్వకేట్ల పరిరక్షణ బిల్లు-2026'ను ఆమోదించింది. గవర్నర్ ఆమోదం పొందిన ఈ చట్టం ఇప్పుడు అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం న్యాయవాదులకు పోలీస్ రక్షణ, తప్పుడు కేసుల నుంచి భద్రత, వేధింపులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక యంత్రాంగం, బెదిరింపుల నుంచి రక్షణ వంటివి కల్పిస్తారు.

ఇటీవల హైకోర్టు న్యాయవాది ఖాజా మొయిజుద్దీన్ హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన కొద్దిరోజులకే ఈ చట్టం అమలులోకి రావడం ప్రాధాన్యం సంతరించుకుంది. మే 23న మసాబ్ ట్యాంక్‌లోని తన ఇంటి వద్ద మొయిజుద్దీన్‌ను ఒక కారుతో ఉద్దేశపూర్వకంగా ఢీకొట్టడంతో ఆయన మరణించారు. ఈ కేసులో కాంగ్రెస్ నేత ముజాహిద్ ఆలం ఖాన్, అతని తండ్రి సహా పలువురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వక్ఫ్ ఆస్తుల వివాదమే ఈ హత్యకు కారణమని, రూ.15 లక్షల సుపారీ ఇచ్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. ఈ చట్టం న్యాయవాదుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి, వారు నిర్భయంగా విధులు నిర్వర్తించడానికి దోహదపడుతుందని శాసనసభా వ్యవహారాల మంత్రి డి. శ్రీధర్ బాబు గతంలో తెలిపారు. కర్ణాటక, రాజస్థాన్ తర్వాత దేశంలో ఇలాంటి చట్టాన్ని తీసుకొచ్చిన మూడో రాష్ట్రం తెలంగాణ కావడం విశేషం.

## యర్రబోయినపల్లిలో ఘనంగా తెలంగాణ అవతరణ వేడుకలు- గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు



**కల్లూరు, జూన్ 02 : ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరిం చుకుని మండల కేంద్రంలోని యర్రబోయినపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం గ్రామ సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాలకవర్గం పాల్గొని వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి బీజం పడిందన్నారు. తెలంగాణ సాధనలో ప్రాణత్యాగానికి సైతం లెక్కచేయని ప్రజల పోరాటం గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని తరాలు మారిన చరిత్ర గుర్తు పెట్టుకుంటుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం పార్టీలకతీతంగా కట్టుబడి పనిచేయాలని తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి దేశానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ,ఆశా వర్కర్లు అంగన్వాడీలు, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేసిన బత్తులపల్లి సర్పంచ్, ఉమారాణీ, నాగరాజు




**కల్లూరు జూన్ 2 ప్రజావేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంతెలంగాణా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగాగ్రామపంచాయతీ లో జాతీయ జెండా ఆవిష్కరించిరు, తదుపరి సర్పంచ్ శ్రీమతి గుగులోతు ఉమారాణి, నాగరాజు ఆధ్వర్యంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలు కు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసినారు, ఈ కార్యక్రమం లో పాలకవర్గం సభ్యులు, ఉపసర్పంచి, శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, గ్రామపంచాయతీ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, జంగా.పిచ్చి రెడ్డి, లక్కిరెడ్డి, ఏసు రెడ్డి, గుగులోతు పెంటయ్య మాజీ సర్పంచ్ శీలం కృష్ణా రెడ్డి , ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బోనకల్ మండల గ్రామ పంచాయతీలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...




**బోనకల్, జూన్ 02 ప్రజావేదిక ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బోనకల్ మండలం చిరునోముల, చొప్పకట్లపాలెం, ముష్టికుంట్ల, రావినూతల ఆళ్లపాడు, బోనకల్లు, చిన్నబీరెల్లి, పెద్దబీరెల్లి, అన్ని గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ సందర్భంగా గ్రామ సర్పంచులు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు.ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు.ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు గ్రామపంచాయతీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శులు, గ్రామ పెద్దలు,మాజీ సర్పంచులు వార్డ్ నెంబర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన బోనకల్ మండల ప్రభుత్వ కార్యాలయాలు





**బోనకల్ జూన్ 02 ప్రజావేదిక ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బోనకల్ మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు జాతీయ పతాకంతో ఆవిష్కరించి రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను,స్మరించుకున్నారు.తెలంగాణ ఏర్పాటుతో సాధించిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల,గురించి,వివరించారు.తహాసీల్దార్ కార్యాలయంలో తహాసీల్దార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఉద్యోగులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు.మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో పథకవిష్కరణ చేశారు గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలు, ఉపాధి హామీ పనులు, గ్రామ పంచాయతీల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం సాధించిన పురోగతిని అధికారులు వివరించారు.పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అధికారులు జెండా ఆవిష్కరించి శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ పోలీస్ శాఖ పాత్రను వివరించారు. ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యాధికారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. రోగులకు పండ్లు పంపిణీ చేసి ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అధికారులు ప్రసంగించారు. రైతు బంధు, రైతు భీమా వంటి పథకాల ప్రయోజనాలను వివరించారు.

విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ సరఫరా వ్యవస్థ బలోపేతం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సేవల విస్తరణలో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను అధికారులు ప్రస్తావించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తిని ప్రతిబింబించే పాటలు, ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ ప్రజల సమక్షంలో జెండా ఆవిష్కరణ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు.మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

**కల్లూరు జూన్ 2 ప్రజా వేదిక న్యూస్ ప్రతినిధి**

కల్లూరు మండల పరిధిలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో మరియు జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది . ముందస్తు కల్లూరు పోలీస్ స్టేషన్ లో ఎస్సై జి హరిత సమక్షంలో జండా ఎగరవేసే కార్యక్రమం నిర్వహించి ఆవిర్భావ దినోత్సవం గురించి వివరించడం జరిగింది తదుపరి కల్లూరు మున్సిపాలిటీ లో మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో 20 మంది కౌన్సిలర్ల సమక్షంలో జాతీయ జెండా ఎగరవేసి స్వతంత్ర ఉద్యమంలో పాల్గొన్న వారికి శాలువాతో సత్కరించడం జరిగింది తదుపరి




కల్లూరు ఎంపీడీవో కార్యాలయంలో మరియు ఎమ్మార్వో కార్యాలయంలో మరియు సబ్ కలెక్టర్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి వందనం చేస్తున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, తెలంగాణను ఉద్యమంలో పోరాడి తెచ్చిన అమరవీరులకు నివాళుల ర్పించారు .తదుపరి కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం లో మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో మరియు డైరెక్టర్ల సమక్షంలో జాతీయ జెండా ఆవిష్కరిం చిరు ఉద్యమంలో మరణిం చిన అమరవీరులకు వారికి నివాళు లర్పించి కల్లూరు మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన పోట్రూ అర్జున్ రావుకు శాలువాతో సత్కరించి అలానే టౌన్ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ శాలువాతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పలపాడులో అంగరంగ వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.**

బయ్యారం మండలం ఉప్పలపాడు గ్రామపంచాయతి కార్యాలయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.సర్పంచ్ పానుగోతు వెంకన్న నాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏళ్లకుఏళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న కవులు,కళాకారులు, విద్యార్థులు,ఉపాధ్యాయులు,



ఉద్యోగులు,మేధావులు,జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలకు సర్పంచ్ వెంకన్న అభినందనలు తెలిపారు.అన్ని రంగాల్లో ఉప్పలపాడు గ్రామపంచాయతీని ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో ముందుకు వెళ్తామని సర్పంచ్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కోడి మమత,గాడిదల కేతమళ్ళు,కోడి చిన్న వీరన్న,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు,మహిళా సంఘ సభ్యులు, ఆశ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారం జీపీ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.**

బయ్యారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయంతి మాట్లాడుతూ... ప్రజలంతా కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న రాష్ట్రం 11ఏళ్లు పూర్తి చేసుకుని 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ దీపిక,ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా,వార్డు సభ్యులు, పెద్దినేని శాంత, బట్టు ఉమాదేవి,బానోత్ సునీత,శీలం సరోజన,ములుకురి వీరారెడ్డి,కిసాన్ జిల్లా



ప్రధానకార్యదర్శి పెద్దినేని వెంకటరశ్వరరావు,కొండ్రేడ్డి సోమిరెడ్డి, తగిర సత్యనార్యాయణ రెడ్డి,నందగిరి భద్రయ్య,తాటి జనార్ధన్,మండా రేణుక,నందిపాటి బవాణి,ఆకునూరి సూర్యనారాయణ,రామగిరి వెంకటేశ్వర్లు,లింగయ్య,బీరెడ్డి శ్రీనివాస్, మాడే బాబు,పులి మల్లయ్య,నద్దునురి లింగయ్య,నిమ్మల సోమిరెడ్డి,బీమనపల్లి యాదగిరి, కంకటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బయ్యారంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.

బయ్యారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో దీపిక,తాహసిల్దార్ కార్యాలయంలో నాగరాజు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.విజయ్ కుమార్,పోలీస్ స్టేషన్ లో సీఐ రవీందర్,ఫారెస్ట్ కార్యాలయంలో ఎఫ్ఆర్ఓ రవి కిరణ్, యునాని వైద్యాశాలలో డా.శంకర్, సోసైటీ కార్యాలయంలో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జాతీయ పతాకం ఆవిష్కరించారు.అనంతరం మండల ప్రజలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సునీల్,ఆర్ఐ సందీప్, ఉపేందర్,వెంకన్న, గౌస్ పాషా,ప్రసాద్,చిరంజీవి, ప్రభాకర్,వివిధ పార్టీల నాయకులు,ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.



బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.

బిఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు బయ్యారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాతా గణేష్ పిలుపు మేరకు బయ్యారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకం,తెలంగాణ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,త్యాగాలు,పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రత్యేకత, సంస్కృతి,ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగ్గుతండ జిపిలో వైభవంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జగ్గుతండా గ్రామపంచాయతీ ఆవరణలో వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో సర్పంచ్ బొల్లి జయంతి వెంకటకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకున్నారు.పంచాయతీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సర్పంచ్ ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుంజ వీరాస్వామి,వార్డ్ సభ్యులు సావిత్రి,యాకేష్,రూపేష్, పావని,స్వాతి,దుర్గారావు,లలిత,కవిత,రాఘవేంద్ర రావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,గ్రామ పెద్దలు, గ్రామ యువత,అంగన్వాడి టీచర్లు, వర్కర్లు ఆశా కార్యకర్తలు 108 సిబ్బంది గ్రామ మహిళా సంఘ సభ్యులు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరుల తాగ్యాల వల్లే తెలంగాణ సాధ్యం..

### -సర్పంచ్ సరస్వతి రాందాస్ నాయక్.

బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బయ్యారం మండలం సింగారం గ్రామపంచాయతీలో మంగళవారం స్థానిక సర్పంచ్ సపవత్ సరస్వతి రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సర్పంచ్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన శుభదినం,

**కోట్లాది ప్రజల ఆకాంక్షలకు ప్రతిబింబం,**

అమరుల ఆశయాలకు అక్షరరూపం తెలంగాణ,సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా సమానత్వం,సామాజిక న్యాయం రెండు రెక్కలుగా



ప్రజాపాలనలో తెలంగాణ ప్రగతి శిఖరాల వైపు సాగిపోతూ

దేశానికే దిక్సూచిగా నిలుస్తోన్న శుభ సందర్భంగా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ కార్యదర్శి సరిత,ఉప సర్పంచ్ చుంచు మమతా, వార్డు సభ్యులు చుంచు అనిల్ కుమార్,చెరుకుపల్లి మనిషా,బాధవత్ లల్యా నాయక్,గుగులోత్ భద్రు నాయక్,బానోత్ సరిత,సపవత్ అనిత, స్కూల్ చైర్మన్ గుగులోత్ స్వరూప మహేష్,స్కూల్ హెచ్ఎం మాలోత్ శంకర్,స్టాప్,అంగన్వాడి టీచర్ గంగవత్ పద్మ,ఆశ వర్కర్ చుంచు సుగుణ,మాజీ ఎంపీటీసీ గంగావత్ గోపాల్ నాయక్,కొత్తపల్లి సీతారాములు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చాట్ల వెంకన్న,చెరుకుపల్లి రవి,నాయకులు మంగీలాల్,భిక్కు, వీరన్న,వెంకన్న, బాలకృష్ణ,సంతోష్, హరీష్,గోపి, ఉప్పలయ్య,వల్మా,గ్రామ పంచాయతీ సిబ్బంది మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిర్లాపురం గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా వేడుకలు.

### -జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు.

చింతకాని జూన్ 2 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండల పరిధిలోని తిర్లాపురం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు జాతీయ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ....

తెలంగాణ రావడానికి దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితం గా 2014జూన్, 2న తెలంగాణ భారతదేశం లో 29వ ప్రత్యేక రాష్టం, గా అవతరించిందని, ఎందరో అమరవీరుల త్యాగాల, విద్యార్థుల, ఆత్మ




సమర్పణలు, ఉద్యమకారూల, సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి, ఈరోజు ప్రతీక గా నిలుస్తుందని సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో...తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు,గ్రామ సెక్రెటరీ ఉమారాణి,ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ప్రీతం, అంగన్వాడీ టీచర్స్ నాగ సీతారత్నం, తిర్లాపురం పోస్టుమాన్ మహేందర్, తిర్లాపురం బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బీసీ స్టూడెంట్స్ యూనియన్ ఓయూ అధ్యక్షుడు గోద రవీందర్,బండి సైదులు,గోదా ప్రసాదు, దారెల్లి సురేష్, గోదా వెంకన్న, గోద వీరేందర్, గోదావీరబాబు, బండి గోపీనాథ్, చింతల రామకృష్ణ ,మడిపల్లి రామకృష్ణ , మడిపల్లి మంగరావు, మరీదు వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను,మరీదు మధు,మరీదు రామ్ -లక్ష్మణ్ , గోగుల రాము, బెల్లంకొండ పుల్లయ్య, మరీదు జయమ్మ,మరీదు పద్మ, గోగుల అంజమ్మ, ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు, యువతీ యువకులు,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## తిర్లాపురం గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచ కరపత్రాలు ఓపెనింగ్ చేసిన తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.

చింతకాని జూన్ 2 ప్రజా వేదిక ప్రతినిధి: వీరబాబు.

చింతకాని మండల పరిధిలో తిర్లాపురం గ్రామంలో నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-2027 విద్యాసంవత్సరము సంబంధించిన కొత్త అడ్మిషన్ల కరపత్రాలు గ్రామపంచాయతీ కార్యాలయంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ....తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం లో ఒత్తిడి లేని విద్యను ఉచితంగా అందించుటకు. ఎంపీసీ, బైపీసీ, సి ఈ సి, హెచ్ఈ సి, ఏల్ ఎం ఒడి టీ, ఏ సి పి ఒఎం మొదలకు ఈ కోర్సులు ఉన్నవి. నాగులవంచ జూనియర్ కళాశాల విద్యార్థులు భవిష్యత్తును వారి కలలను సాకారం చేయటమే లక్ష్యముగా భావించి పనిచేస్తున్న ప్రిన్సిపల్ శ్రీ పి.నవీన్ బాబు గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను గత సంవత్సరం మా గ్రామంలో చదివిన విద్యార్థులు గంగోత్రి, నాగవేణి, నందిని, నివేదిత



కాలేజీలో చదివి అత్యధిక మార్కులు సాధించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ విద్యార్థులు నాగులవంచ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ లో చేరి తిర్లాపురం గ్రామనికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మరియు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ నవీన్ బాబు, వరప్రసాద్ హయూబ్, కృష్ణారావు,విజయకుమార్,వెంకటరెడ్డి,శ్రీనివాసరావు, రాంబాబు, నాగేశ్వరావు,మల్లయ్య,వీరాంజనేయులు, గ్రామస్తులు, యువతీ యువకులు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసిన ఆర్యవైశ్య సంఘం నాయకులు

బోనకల్, జూన్ 02 ప్రజావేదిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాలని నాయకులు పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ప్రజలకు, ప్రయాణికులకు చల్లని మజ్జిగను పంపిణీ చేశారు.ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానికులు



ప్రశంసలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బానోతు కొండ, ఆర్యవైశ్య సంఘం నాయకులు చెడే వెంకటేశ్వరరావు, సీతారాములు, కలవల లక్ష్మీనారాయణ, రంగా జనార్ధన్, బచ్చు వెంకటేశ్వరరావు, సంపత్, తెల్లకుల శ్రీనివాసరావు, పళ్ళబోతుల గోపి, బ్రహ్మం, సాయి కృష్ణ, యువకులు మరియు ప్రముఖులు పాల్గొన్నారు.

## కోయగూడెంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు.



**-జెండా ఆవిష్కరించిన సర్పంచ్ లింగా నాయక్.**

**బయ్యారం,ప్రజా వేదిక న్యూస్,జూన్ 2.**

బయ్యారం మండలంలో కోయగూడెం గ్రామ పంచాయతీలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ లింగా నాయక్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు ప్రజల ఆకాంక్షలు ఉద్యమస్ఫూర్తితో ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి.ప్రతి యువకుడికి అవకాశాలు లభించాలనీ, తెలంగాణ నిర్మాణంలో మనమంతా భాగస్వామ్యం కావాలి.దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం.2014 జూన్ 2న ఆ కల సాకారమైంది.దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది.దీని వెనుక ఎందరో మహామహుల పోరాటం, శ్రీకాంతచారి లాంటి యువకుల ప్రాణత్యాగం ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుంది రాంబాబు, సెక్రటరీ భూక్యా వెంకటేష్, వార్డు సభ్యులు గుగులోత్ వీరు నాయక్,గుగులోత్ మంగీలాల్,సూర్నపాక ఎర్రమ్మ,పూసం అరుణ,దారావత్ భాజ్య,మాజీ సర్పంచ్ గుంట కాంతారావు,పూసం వెంకటేశ్వర్లు, తాటి రాణి,యస్.కే. ఇస్మాయిల్,ఆశ వర్కర్స్,అంగన్వాడీ టీచర్స్,తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.




**నేలకొండపల్లి జూన్ 2.,ప్రజావేదిక న్యూస్,**

బిఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, ఆదేశాల మేరకు నేలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, పిలుపు మేరకు నేలకొండపల్లి పార్టీ కార్యాలయం నందు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకం,తెలంగాణ పతాకాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు,త్యాగాలు,పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.రాష్ట్ర అభివృద్ధి,ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రత్యేకత, సంస్కృతి,ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య, వెన్నెంబోయిన శ్రీను, పైనంపల్లి సొసైటీ చైర్మన్ నాగబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీమతి శీలం వెంకటలక్ష్మి, మరికంటి రేణుబాబు, గంజికుంట్ల వెంకన్న, చాగంటి మధుసూదన్ రావు, కిలారు వెంకన్న, మంగాపురంతండా మాజీ సర్పంచ్ భూక్య సుధాకర్, మైనార్టీ నాయకులు ఎస్.కె హుస్సేన్, ఎస్.కె వాజిద్, లింగం ఎలమంద, కనక ప్రసాద్, సోషల్ మీడియా అధ్యక్షులు మాదాసు ఆదాం, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ కూరకుల గోపి మృతి పట్ల మంత్రి పొంగులేటి దిగ్భ్రాంతి

**ఖమ్మం జూన్ 2 ప్రజా వేదిక న్యూస్**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి, 'జనంసాక్షి' బ్యూరో ఇన్‌చార్జి, సీనియర్ జర్నలిస్ట్ కూరకుల గోపి ఆకస్మిక మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం తీవ్ర ఛాతీ నొప్పితో బాధపడుతున్న ఆయనను కుటుంబ సభ్యులు నగరంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గోపి మరణవార్త తెలుసుకున్న మంత్రి పొంగులేటి తీవ్ర విచారాన్ని వ్యక్తపరుస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు.జర్నలిజం రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న గోపి మరణం తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు సద్గతులు కలగాలని, శోకసంతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జర్నలిస్ట్ గోపి కుటుంబానికి తాము అన్ని విధాలా అండగా ఉంటామని మంత్రి ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ..

**నేలకొండపల్లి జూన్ 2 ప్రజావేదిక న్యూస్**

నేలకొండపల్లి మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంకు వద్ద నిర్వహించబడుతున్న భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం వద్ద ఈరోజు మజ్జిగ దాత వెల్లంపల్లి సీతారామయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులచె పంపిణీ చేయనైనది ఈ కార్యక్రమాన్ని మాజీ అధ్యక్షులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గంజికుంట్ల వెంకన్న, ప్రారంభించినారు.



## నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కార్ అవార్డు ప్రధానం..





**నేలకొండపల్లి జూన్ 2 ప్రజావేదిక న్యూస్**

నేలకొండపల్లి భక్త రామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి మరియు ఇంటర్మ్యా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారం సన్మానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, కోశాధికారి దండా రవీంద్రబాబు, సెక్రెటరీ గెల్ల వెంకటరమణ గుప్తా, నేలకొండపల్లి విద్యాశాఖ అధికారి చలపతిరావు, చేతుల మీదుగా విద్యార్థులకు సన్మానం మెమొంటో నగదు భవతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షుడు మాట్లాడుతూ. మండల స్థాయిలో మొదటి స్థానంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వారి ప్రోత్సాహం కోసం నిర్వహించబడుతున్న ప్రతిభా పురస్కారం అవార్డులను. ప్రతి సంవత్సరం అందజేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ కార్యవర్గ సభ్యులు బెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎలమద్దిలేని, ఈటుకూరి వెంకట్రామారావు, వేల్లం చెట్లభాస్కరరావు, పొన్నగాని శ్రీనివాసరావు, భవనాసి దుర్గారావు, కనపర్తి కోటేశ్వరరావు, గంజికుంట్ల వెంకన్న, భాస్కర్ రెడ్డి, దుర్గారావు సార్, దేవరశెట్టి లక్ష్మణరావు, ఎస్కె కాశీం, కందుల శ్రీనివాసరావు, గరిన వెంకటేశ్వర్లు,

కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, గురుకుల పాఠశాల హెచ్ఎం శ్రీలత, మరియు సర్వీస్ సొసైటీ ఈసీ సభ్యులు

# జైలు నుంచి వచ్చాక నాన్న నేరుగా ఇంటికి రాలేదు.. డీకే శివకుమార్ కుమార్తె ఎమోషనల్ పోస్ట్

**జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం**
**తండ్రి గురించి కుమార్తె ఐశ్వర్య భావోద్వేగ పోస్ట్**
**గతంలో జైలు నుంచి రాగానే కార్యకర్తల వద్దకే వెళ్లారని వెల్లడి**
**దశాబ్దాల త్యాగానికి పార్టీ గుర్తింపు ఇచ్చిందన్న ఐశ్వర్య**

కర్ణాటక ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ జూన్ 3న ప్రమాణస్వీకారం చేయనున్న వేళ, ఆయన పెద్ద కుమార్తె ఐశ్వర్య తన తండ్రి గురించి సామాజిక మాధ్యమాల్లో చేసిన ఒక పోస్ట్ అందరి హృదయాలను హత్తుకుంటోంది. ప్రజాసేవకే అంకితమైన తన తండ్రి నిబద్ధతను వివరిస్తూ ఆమె పంచుకున్న ఓ సంఘటన ప్రస్తుతం వైరల్ అవుతోంది. కొన్నేళ్ల క్రితం తన తండ్రి జైలు నుంచి విడుదలైనప్పుడు జరిగిన ఒక విషయాన్ని ఐశ్వర్య గుర్తుచేసుకున్నారు.



అప్పుడు ఆయన నేరుగా ఇంటికి రాకుండా, ఢిల్లీలో ఎదురుచూస్తున్నశ్రీ పార్టీ కార్యకర్తలు, మద్దతుదారుల వద్దకు వెళ్లారని గుర్తు చేసుకున్నారు. "సరైన చెప్పులు కూడా లేకుండా, తిండి తినకుండా వారు నాన్న కోసం ఎదురుచూస్తున్నారు. అందుకే ఆయన ముందు వారి వద్దకే వెళ్లారు" అని ఐశ్వర్య రాశారు. నేరుగా ఇంటికి రానందుకు తాను రెండు రోజులు నాన్నతో మాట్లాడలేదని, కానీ ఆ తర్వాత ఆయన ప్రాధాన్యతలు ప్రజలేనని అర్థం చేసుకున్నానని ఆమె పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ కోసం నాలుగు దశాబ్దాలుగా తన తండ్రి చేసిన త్యాగాలను పార్టీ నాయకత్వం గుర్తించి, ఇప్పుడు ముఖ్యమంత్రి పదవి ఇవ్వడం సంతోషంగా ఉందని ఐశ్వర్య పేర్కొన్నారు. "కంగ్రాట్స్ అప్పా" అంటూ తండ్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.మే 28న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రాజీనామా చేయడంతో, కాంగ్రెస్ శాసనసభాపక్షం డీకే శివకుమార్‌ను ఏకగ్రీవంగా తమ నేతగా ఎన్నుకుంది. గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్ ఆయన్ను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించారు. జూన్ 3న సాయంత్రం 4:05 గంటలకు బెంగళూరులోని లోక్ భవన్‌లో శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నారు.

## గుత్తి స్టేషన్‌లో రెండుగా విడిపోయిన యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్.. తప్పిన పెను ప్రమాదం

**గుత్తి స్టేషన్‌లో విడిపోయిన యశ్వంత్‌పూర్ ఎక్స్‌ప్రెస్ బోగీలు**
**లోకో పైలట్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం**
**ఎస్6, ఎస్7 బోగీల మధ్య విడిపోయిన కప్లింగ్**
**ప్రయాణికులు సురక్షితం.. 30 నిమిషాలు ఆలస్యమైన రైలు**

ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో యశ్వంత్‌పూర్-కతిహార్ ఎక్స్‌ప్రెస్‌కు పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. గుత్తి రైల్వే స్టేషన్‌లో రైలు బోగీలు అకస్మాత్తుగా విడిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, లోకో పైలట్ అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ముప్పు తప్పి అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.

యశ్వంత్‌పూర్ నుంచి కతిహార్ వెళుతున్న ఎక్స్‌ప్రెస్ రైలు గుత్తి స్టేషన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫామ్‌పైకి వస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. రైలులోని ఎస్6, ఎస్7 కోచ్‌ల మధ్య ఉన్న జాయింట్ కప్లింగ్ ఊడిపోవడంతో వెనుక ఉన్న బోగీలు రైలు నుంచి విడిపోయాయి. దీన్ని వెంటనే గమనించిన లోకో పైలట్, వేగాన్ని నియంత్రిస్తూ చాకచక్యంగా బ్రేకులు వేశారు. దీంతో విడిపోయిన బోగీలు నెమ్మదిగా వచ్చి ముందున్న రైలును తాకడంతో పెను ప్రమాదం జరగలేదు.

ఈ ఘటనలో ప్రయాణికులెవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే అధికారులు స్పష్టం చేశారు. రైల్వే సిబ్బంది వెంటనే విడిపోయిన బోగీలను తిరిగి జత చేసి, పూర్తిస్థాయిలో భద్రతా తనిఖీలు నిర్వహించారు. అనంతరం రైలు సుమారు 30 నిమిషాల ఆలస్యంగా గమ్యస్థానానికి బయలుదేరి వెళ్లింది. సాంకేతిక కారణాల వల్లే కప్లింగ్ విడిపోయి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. సిబ్బంది సత్వర స్పందనతో ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.